క్లుప్తంగా

బస్సుయాత్ర విజయం కోసం ద్విచక్ర వాహన ర్యాలీ



నరసరావుపేట: పట్టణంలో ఈనెల 20వ తేదీన నిర్వహించే సామాజిక సాధికారిత బస్సుయాత్ర విజయవంతం కావాలని కోరుతూ గురువారం వైఎస్సార్ సీపీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. దీనిలో గోపిరెడ్డి యువసేన నాయకులు పాల్గొన్నారు. ఐదోవార్డు క్రిస్టియన్ పాలెం నుంచి ప్రకాష్‌నగర్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వరకు కొనసాగింది. అక్కడ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి పూల మాల వేసి సన్మానించారు. నరసరావుపేట గోపి రెడ్డి అడ్డా అంటూ నినాదాలు చేశారు. మాదిగ కార్పొరేషన్ డైరక్టర్ కందుల ఎజ్రా మాట్లాడుతూ బస్సుయాత్ర విజయవంతం కావాలని, ఎమ్మెల్యే గోపిరెడ్డికి మంచిపేరు రావాలని తామందరమూ కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ బైక్ ర్యాలీలో బండారు పున్నయ్య, పంగులూరి విజయ్ కుమార్, శిఖ కోటి, కుక్కల పౌలు, శిఖ రుక్మిణి,) బాబు, ప్రవీణ్ కుమార్, ఖాదర్, కాల్వ సురేష్, కాల్వ రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోయిన ఫోను తిరిగిచ్చారు!

వినుకొండ(నూజెండ్ల): ఫోన్‌ను రికవరీ చేసి బాధితులకు ఐనవోలు పోలీసులు అప్పగించారు. నూజెండ్ల మండలం ఐనవోలు గ్రామానికి చెందిన అప్పిశెట్టి శ్రీనివాసరావు, నూజెండ్ల గ్రామానికి చెందిన హరిలకు చెందిన మొబైల్స్ కొన్ని రోజుల క్రితం పోగొట్టుకున్నారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఐనవోలు పోలీసులు మొబైల్‌ను ట్రేస్‌కి పెట్టగా ఆ ఫోన్‌ను రికవరీ చేసి బాధితులకు ఎస్‌ఐ అనిల్‌కుమార్ చేతుల మీదుగా అప్పగించారు.

మోడల్ సహకార సంఘంగా ఇక్కుర్రు

నరసరావుపేట: గత ఏడాది ఆప్కాబ్‌చే ఉత్తమ పురస్కారానికి ఇక్కుర్రు పీఏసీఎస్ ఎంపిక కావటం జిల్లాకే గర్వకారణమని డీఎల్‌సీవో షేక్ రహంతుల్లా పేర్కొన్నారు. మండలంలోని ఇక్కుర్రు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 70వ అఖిలభారత సహకార వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఎల్‌సీవో షేక్ రహంతుల్లా హాజరయ్యారు. సహకార పతాకాన్ని సంఘ అధ్యక్షులు శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ స్వర్ణ చినరామిరెడ్డి సహకార సూత్రాలను వివరించి సహకార ఉద్యమాన్ని తెలియచేసి ప్రగతి పథంలో ఇక్కుర్రు పీఏసీఎస్ అంటూ సహకార ప్రతిజ్ఞ చేయించారు. సహకార ఉద్యోగులు అంజమ్మ, రోహిణి, బ్యాంకు సూపర్‌వైజర్ వెంకటేశ్వర్‌రెడ్డి, సీఈవోలు కంటూ శ్రీనివాసరావు, జీవీ సాంబశివరెడ్డి, షేక్ రహీం, రాంబాబు, కృష్ణారెడ్డి, రమేష్ హాజరయ్యారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రభుత్వం శ్రద్ధ

చిలకలూరిపేట: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని బీఆర్‌ఐజీ మున్సిపల్ హైస్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ జీవీ రమణారావు చెప్పారు. పట్టణంలోని ఎన్‌సీఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సు, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రతి గురువారం ఐరన్ మాత్రల పంపిణీ, ప్రతి మూడు నెలలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహింప జేస్తున్నదని వెల్లడించారు. వీటితో పాటు చేతుల పరిశుభ్రత, డీవార్మింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు. విద్యార్థులు కూడా వారి ఆరోగ్య పరిరక్షణ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజూ రెండు సార్లు దంతధావనం చేసుకోవాలన్నారు. దంత పరిరక్షణకు అధికంగా కూల్‌డ్రింకులు తాగడం, స్వీట్లు, చాకెట్లు, అధికంగా ఉప్పుకారం ఉన్న పదార్థాలు తీసుకోరాదన్నారు. ఏదైనా తిన్న తర్వాత నోటిలో నీళ్ల పోసుకొని పుక్కిలించాలని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెంచుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఎం.సురేంద్రరెడ్డి, స్కూల్ హెచ్‌ఎం సుధ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కుమారి పాల్గొన్నారు.

యూటీఎఫ్ వినుకొండ, నూజెండ్ల కమిటీల ఎన్నిక



గోవింద్‌నాయక్



డి.మస్తాన్



ఐ.రామిరెడ్డి



మల్లికార్జునరావు

వినుకొండ(నూజెండ్ల): యూటీఎఫ్ వినుకొండ, నూజెండ్ల మండల శాఖ నూతన కమిటీలను వినుకొండ ప్రాంతీయ కార్యాలయంలో ఎన్నుకున్నారు. గౌర వాధ్యక్షునిగా బి.రామానాయక్, అధ్యక్షునిగా బి.గోవింద్‌నాయక్, సహాధ్యక్షులుగా బి.రామాంజనేయు లు, యు.రామాంజమ్మ, ప్రధానకార్యదర్శిగా డి.మస్తాన్‌వలి, కోశాధికారిగా బి.ప్రకాష్‌లను ఎన్నుకున్నారు.

నూజెండ్ల మండల కమిటీ ఎన్నిక

యూటీఎఫ్ నూజెండ్ల మండల శాఖ నూతన కమిటీ అధ్యక్షునిగా పాతజడ్డవారిపాలెం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు ఐ.రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రెడ్డిపాలెం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు మల్లికార్జునరావులతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

అయ్యప్పకు నక్షత్ర పుష్పయాగం



సత్తైనపల్లిరోడ్డులోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం శ్రీఅయ్యప్పస్వామికి నక్షత్ర పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. 27 నక్షత్రాలకు గుర్తుగా 27 రకాల పుష్పాలతో స్వామి వారిని అర్చించి విశేష హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం స్వామి వారికి అన్నాభిషేకం నిర్వహించి అయ్యప్ప మాలధారులకు, భక్తులను అన్నప్రసాద వితరణ గావించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కొత్తూరి వెంకటశివవేణుగోపాలరావు చేబ్రోలు ఫణికుమార్, కోశాధికారి మైలవరపు ధనుంజయ్, గంధం వెంకటసూర్యనారాయణ, చేగు వెంకటేశ్వరరావు, చలువాది బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

– నరసరావుపేట ఈస్ట్

కాళోజి పురస్కారం



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న పల్లెపోగు ప్రియాజి ప్రజా కవి కాళోజి పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన ప్రజాకవి కాళోజి సినిమా టీజర్ అండ్ ఆడియో ఆవిష్కరణలో నిర్వహించిన కవి సమ్మేళనంలో విజేతగా నిలిచి సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రియాజిని కళాశాల ప్రిన్సిపాల్ టి. ప్రభాకరరావు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు అభినందించారు.

–వినుకొండ(నూజెండ్ల)

చదువే ఆస్తి



చదువును మించిన స్థిరాస్తులు లేవని హెచ్‌ఎం రాజ్యలక్ష్మి చెప్పారు. కనపర్రు గ్రామంలోని బీపీఆర్ ఎంపీపీ పాఠశాలలో గురువారం ఎస్‌ఆర్‌ఐల సహకారంతో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. తన అన్న కుమార్తె ఉష శ్రీకాంత్‌రెడ్డి దంపతులు ఆర్థిక సాయంతో అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ పాఠశాలకు బదిలీపై వచ్చినపుడు కేవలం 20 మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారని ప్రస్తుతం నాడునేడు ద్వారా విద్యార్థులకు కావాల్సిన వసతులు సమకూరడంతో ఆ విద్యార్థుల సంఖ్య 60కి చేరడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ హరిబాబు, ఉపాధ్యాయులు శైలజ, కె యశోధ, బ్రహ్మయ్య, వీరారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, రమాదేవి ఉన్నారు. నాదెండ్ల

గిరిజన స్వాభిమాన్ ర్యాలీ



జన జాతీయ గౌరవ దివాస్ గిరిజన స్వాభిమాన ఉత్సవాలలో భాగంగా గురువారం జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యమ గిరిజన నాయకుల సేవలను కొనియాడుతూ రెడ్డినగర్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల వద్దనుంచి బయలుదేరిన ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా కొనసాగి రైల్వేస్టేషన్ సమీపంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు చేరుకుంది. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి లోతేటి వరలక్ష్మీ, గిరిజన సంక్షేమ నాయకుడు ఎం.విష్ణునాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహాల వార్డెన్‌లు పాల్గొన్నారు.

–నరసరావుపేట ఈస్ట్

ప్రతీ గడపకు పథకాలు చేరాయి

- స్థానికులకు వివరించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు
- వేర్వేరు ప్రాంతాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు



గరికపాడులో బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది,వలంటీర్లు

బొల్లాపల్లి: వై ఏపీ నీడ్స్ జగన్ మండలంలోని గరికపాడు సచివాలయంలో గురువారం కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలోని సర్పంచ్‌లు మొగిలి కొండలు, కొణతం బాలిరెడ్డి, సచివాలయ కార్యదర్శి కె.మౌనిక, పార్టీ నాయకులు సచివాలయంలో సంక్షేమ అభివృద్ధి గురించి వివరించే వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే ఈ సచివాలయ పరిధిలో సంక్షేమంలో భాగంగా అమలు చేసిన పథకాలు ప్రతిగడపకు అందాయని, రూ.18,33,16,333ల సంక్షేమాభివృద్ధి సచివాల య పరిధిలో చేపట్టినట్లు వివరించారు. దీనిలో బాగంగా 971మందికి సంక్షేమ పథకాలు వర్తించాయని తెలిపారు. లబ్ధిదారులకు గ్రామాల్లో అతిచేరువలో సచివాలయ వ్యవస్థ ద్వారా సేవలు అందుబాటులోకి వచ్చాయని, వలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి ఆ గడపకు అవసరమైన పథకాలు అందించారని, ఇది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనతే అని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అందాలంటే జగనే రావాలి

యడ్లపాడు: కులం, మతం, పార్టీ, వర్గ భేదాలు లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాలంటే ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే రావాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ఘంటా శంకర్ చెప్పారు. యడ్లపాడు మండలం జాలాది ఆర్‌బీకే వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వీనర్ రాచమంటి చింతారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా సచివాలయం పరిధిలోని జగ్గాపురం, జాలాది గ్రామాల ప్రగతి నివేదిక ఫ్లెక్సీలను ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేసి అక్కడే సభను నిర్వహించారు. నాడు టీడీపీలో అలా.. నేడు వైఎస్సార్‌సీపీలో ఇలా సభలో అతిథులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు తన వారికే సంక్షేమ అందించాలని అధికారులకు ఆదేశించారని, కానీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటినుంచి తనకు ఓటు వేయని వారికి కూడా అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ నవరత్న సంక్షేమ పథకాలను అందించాలని అధికారులను ఆదేశించారని తెలిపారు. ఇటీవల ప్రారంభించిన వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సందర్శన చేస్తున్నప్పుడు గ్రామాల్లోని ప్రజలు తమకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తమకు అందిన ప్రభుత్వ పథకాల వివరాలు చెప్పడంతో పాటు జగనే మాకు కావాలి అని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. పాదయాత్రలో అందరి కష్టాలు నేరుగా చూసిన వ్యక్తిగా జగనన్న సృష్టించిన సంక్షేమం దేశచరిత్రలో శాశ్వతంగా నిలుస్తుందన్నారు. అన్ని వర్గాలకు ఆయా సంక్షేమ ఫలాలు అందాలంటే మరల జగన్ రావాలని సూచించారు. అందుకు అందరూ జగన్‌కు అండగా ఉండి దీవించాలని కోరారు. అనంతరం గడపగడపకు వెళ్లి గత ప్రభుత్వ ఇస్తానన్న హామీలు.. జగనన్న నెరవేర్చిన హామీలను ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు ప్రజలకు వివరించారు. కార్య క్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ముక్తా వాసు, సొసైటీ చైర్మన్ బసెల శివరామకృష్ణ, ఎంపీటీసీ కర్రా రత్నకుమారి, నాయకులు తెనాలి అంకమ్మరావు, పందుల బుల్లెబ్బాయ్, ఘంటా రాము, చంద్రశేఖర్, మానం శంకరరావు, జరుగుల శేషగిరిరావు, ఉర్లగుంట శ్రీని వాసరావు, కర్రా పెదరాజారావు, కొండెటి అంకయ్య, బొల్లినేని మదన్‌మోహన్, రాయపాటి వెంకట్రావు, ఎంపీ బాలచంద్రారెడ్డి, పాలూరి శ్రీనివాసరెడ్డి, వడ్డేపల్లి నరసింహరావు, వంకధాని శ్రీనుబాబు, ఆలోకం వెంకట లక్ష్మీనారాయణ, పావులూరి వాసు, విడదల రవిశ్రీనివాస్, కర్నాట సుబ్బారావు, కల్లూరి భూషయ్య, చుండి రమేష్, పావులూరి వాసు పాల్గొన్నారు.



జాలాది ఆర్‌బీకే వద్ద సంక్షేమ బోర్డు ఆవిష్కరించిన నేతలు



జాలాదిలో సభకు హాజరైన ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు

అభివృద్ధి, సంక్షేమాలే రెండు కళ్లుగా పాలన

చిలకలూరిపేట: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సువర్ణ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం దక్కించుకున్నారని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు చెప్పారు. పట్టణంలోని 21, 36వ వార్డుల్లో, మండలంలోని వేలూరు గ్రామ పరిధిలోని సచివాలయాల వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆయా వార్డు సచివాలయాల వద్ద ఎంతమందికి ఏయే పథకాల ద్వారా లబ్ధి కలిగిందన్న వివరాలతో కూడిన సంక్షేమ, అభివృద్ధి బోర్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21వ వార్డులో నాలుగున్నరేళ్ల కాలంలో రూ. 15.26 కోట్లు, 36వ వార్డులో రూ. 10.81 కోట్ల లబ్ధి ప్రత్యక్షంగా, పరోక్షంగా అందిందని చెప్పారు. వేలూరు గ్రామంలో రూ. 31.05 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, పార్టీ పట్టణ అధ్యక్షులు క్లస్టర్–1 పఠాన్ తలహాఖాన్, క్లస్టర్ –2 విడదల కమలేంద్ర, ఎంపీపీ దేవినేని శంకరరావు, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా యాములయ్య, వైఎస్సార్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ అల్లీమియా, నాయకులు తోట బ్రహ్మస్వాములు, బండ్ల గణేష్, దౌలత్‌ఖాన్, గట్టా హేమ పాల్గొన్నారు.



వై ఏపీ నీడ్స్ జగన్ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

వినుకొండ(నూజెండ్ల): కార్తిక మాసం సందర్భంగా శివభక్తుల కోసం ఆర్టీసీ పంచారామాలకు, త్రిశైవ క్షేత్రాలకు, శబరిమల స్వాములకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిందని డిపో మేనేజర్ కోటేశ్వరనాయక్ తెలిపారు. ఈ నెల 19,20 తేదీల్లో, డిసెంబరు 3,10 తేదీల్లో పంచారామాలైన సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరం, అమరావతిలకు, అలాగే ఒకే రోజు శ్రీశైలం, మహానంది, యాగంటి త్రిశైవ క్షేత్ర దర్శనం చేసుకోవచ్చని తెలిపారు. అలాగే పుణ్యక్షేత్రమైన అరుణాచలంకు ప్రతినెల పౌర్ణమి రోజున ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వాములకు తక్కువ ధరలలో స్పెషల్ ప్యాకేజీ బస్సులు ఉన్నాయని తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959225431, 7382896046 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఈతపోటీలకు ఎస్ఎస్ అండ్ ఎన్ విద్యార్థి

నరసరావుపేట ఈస్ట్: శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల విద్యార్థి వై.మధుకిషోర్ జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సోము మల్లయ్య, వ్యాయామ అధ్యాపకుడు డాక్టర్ యక్కల మధుసూధనరావు గురువారం తెలిపారు. ఇటీవల తిరుపతిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో మధు కిషోర్ 100 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో బంగారు పతకం, 200 మీటర్ల వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించినట్టు వివరించారు. డిసెంబర్‌లో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీలలో మధుకిషోర్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిథ్యం వహిస్తాడని తెలిపారు. కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్త, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్.సుధీర్, అధ్యాపకులు మధుకిషోర్‌ను అభినందించారు.

కలకాలం దాచుకొనే నేస్తం పుస్తకం



వినుకొండలో అయ్యంకి, రంగనాథన్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న బద్రీనాయక్, విద్యార్థులు

చిలకలూరిపేటటౌన్: పుస్తకం కలకాలం దాచుకొనే నేస్తమని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బిట్రా నాగేశ్వరరావు చెప్పారు. గురువారం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు రోటరీక్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా వ్యక్తిత్వ వికాసం కలుగుతుందన్నారు. రోటరీ క్లబ్ కార్యదర్శి డి నాగమనోజ్, ఆలా దాసునాయన, అలంగార్ మోహన్, దివ్వెల సుబ్రమణ్యం, దార్ల బుజ్జిబాబు, డాక్టర్ పీవీ సుబ్బారావు, గ్రంథాలయ ఇన్‌చార్జి అధికారి నాగుల్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై విద్యార్థులకు పోటీలు

నరసరావుపేట ఈస్ట్: శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల గ్రంథాలయంలో గురువారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు పుస్తక పఠనం వలన ప్రయోజనాలు అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్.సుధీర్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పి.రామాంజనేయరెడ్డి, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎం.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నరసరావుపేట ఈస్ట్: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీ లక్ష్మీ తెలిపారు. పల్నాడురోడ్డులోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తొలుత అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాధన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వినుకొండలో..

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వినుకొండ శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖులైన అయ్యంకి వెంకటరమణయ్య, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాధన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం రమణారెడ్డి, గ్రంతాలయ అధికారి భూక్యా బద్రీనాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

శావల్యాపురం: 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీరామా పబ్లిక్ స్కూల్లో విద్యార్థులచే గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి గంగవరపు అర్జున్ తెలిపారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ కె.వి.ఆర్. మోహన్‌చందు, డైరెక్టరు అజిత్‌చందు, ప్రిన్సిపాల్ రత్నకుమారి, ఉపాధ్యాయులు శ్రీనివాససింగ్ మస్తాన్‌బీ మనీషా చెవల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు గురువారం గ్రంథాలయాల స్థాపనకు పాటుపడిన వారిని స్మరించుకోవడం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక రెగ్యులర్ పాఠశాల ఉపాధ్యాయులు కె.జాన్‌విలియం, గ్రంథాలయ అధికారి ఆర్. సేవా నాయక్‌లు విద్యార్థులకు పుస్తక పఠనం, విజ్ఞానబాండారం యొక్క ఆవశ్యకత గురించి వివరించారు.

ఈపూరులో..

ఈపూరు: మండల కేంద్రమైన ఈపూరులోని శాఖా గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు గురువారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్ ఆర్ రంఘనాధన్, మాడపాటి హనుమంతరావు సేవలను స్మరించుకుంటూ అయ్యంకి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈపూరు హైస్కూల్ హెచ్‌ఎం ఎన్. రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయాన్ని వినియోగించుకొని ఈ ప్రభుత్వ ఉద్యోగం సాధించానని తెలిపారు.

వరికపూడిసెలపై టీడీపీ అసత్యప్రచారాలు

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- అన్నీ అనుమతులతోనే వరికపూడిసెలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన
- ప్రాజెక్టు పరిధిలోనే బొల్లాపల్లి మండలం
- అనుమతుల్లేకుండా వరికపూడిసెల పేరుతో చంద్రబాబు చేసింది మోసం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తే దానిపై కూడా మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, టీడీపీ నాయకులు అసత్యప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరికపూడిశెల ప్రాజెక్టు పరిధిలో వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం ఉందని, బొల్లాపల్లి మండలానికి ప్రత్యేకంగా నీటి సరఫరాకు నిధులు కేటాయించారని చెప్పారు. గతంలో చంద్రబాబు ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశారని, అన్నీ అనుమతులు వచ్చిన తరువాతనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రూ.340 కోట్లు నిధులు కేటాయించి పనులకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. దీనిపై అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోండి

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల అండదండలతో మరలా అధికారంలోకి వస్తామన్నారు. వినుకొండలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతంపై నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. బస్సు యాత్ర మహాసభకు 30 వేల మందికిపైగా స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చారని, లోకేశ్ పాదయాత్ర మాదిరిగా 17 నియోజకవర్గాల నుంచి తరలించలేదన్నారు. అసత్యాలు, అబద్దాలు వల్లించడం వారికే సరిపోతుందన్నారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ అనుచరులు కొప్పుకొండలో 120 ఎకరాలు, శావల్యాపురం 47 ఎకరాలు, ఇనిమెళ్లలో శ్మశాన భూమి, కొచ్చర్లలో 50 ఎకరాలు, ఎస్సీలకు ఇచ్చిన ఆర్‌ఎస్‌ఆర్ పైబడిన 400 ఎకరాల భూములను ఆక్రమించారని ఆధారాలతో సహా తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు గుండాల స్వెనోమ్, మాజీ ఎంపీపీ ములకా రామతులసిరెడ్డి, బొల్లాపల్లి మండల నాయకులు మట్టి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు గ్రామాలకు కొత్త ఉపసర్పంచ్‌లు



ధృవీకరణ పత్రం అందుకుంటున్న అంజయ్య



ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న ఉపసర్పంచ్ రత్నగిరి

నాదెండ్ల: మండలంలోని నాదెండ్ల, ఇర్లపాడు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌ల ఎన్నికలు గురువారం పూర్తయ్యాయి. రెండు గ్రామాల్లో ఉపసర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఇర్లపాడు పంచాయతీ ఉపసర్పంచ్‌గా పనిచేసిన మంద్రు సంగీతరావు మృతి చెందడంతో, ప్రస్తుతం ఉపసర్పంచ్‌గా పదో వార్డుకు చెందిన పూర్జె పెద అంజయ్య ఎంపికయ్యారు. ఎన్నికల అధికారిగా ఇన్‌చార్జి ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్ వ్యవహరించారు. సర్పంచ్ మంగు రమాదేవి, పంచాయతీ కార్యదర్శి మాధవి, గణపవరం సొసైటీ అధ్యక్షుడు మంగు ఏడుకొండలు, వార్డు సభ్యులు అభినందించారు. ఎన్నికల అధికారి నుంచి పెదఅంజయ్య ధృవీకరణ పత్రం తీసుకున్నారు. నాదెండ్ల పంచాయతీ ఉపసర్పంచ్‌గా ఉన్న మిరియాల శిరీష రాజీనామా చేయడంతో ఎన్నిక జరిగింది. ప్రస్తుతం 8వ వార్డు మెంబర్‌గా ఉన్న పాటిబండ్ల రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వేల్పూరులో..

శావల్యాపురం: వేల్పూరు ఉప సర్పంచ్ ఎన్నిక కోసం గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈవోపీఆర్డీ పి.సుగుణ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో 14 వార్డులు ఉండగా 10 మంది వార్డు సభ్యులు ఎన్నికల్లో పాల్గొనగా 11వ వార్డు సభ్యురాలైనా బీర్నేడి రత్నగిరిని ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా వార్డు సభ్యులు ఎన్నుకున్నట్లు చెప్పారు.

వీపీఏలకు శిక్షణ తరగతులు

శావల్యాపురం: స్థానిక రైతుభరోసా కేంద్రంలో పంట కోతప్రయోగంపై మండల స్థాయిలో రైతుభరోసా వీపీఏలతో సమావేశం గురువారం నిర్వహించారు. వ్యవసాయ అధికారి రామినేని రామారావు, ఏఎస్‌వో చెన్నయ్య, ఏఈవో పురేటి అశోక, పలువురు వీపీఏలు పాల్గొన్నారు.